# 75వ వడిలో భారత్

**సి.కె.ప్రహ్లాద్**

పాల్ అండ్ రత్ మెక్‌క్రాకెన్

విశ్వవిద్యాలయ విశిష్ట ఆచార్యులు

రోస్ స్కూల్ ఆఫ్ బిజినెస్

ది యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్

**60వ వడిలో భారత్ ఉత్సవాలలో ఇచ్చిన ఉపన్యాసం**

**న్యూయార్క్, 23 సెప్టెంబర్, 2007**

# 75వ వడిలో భారత్

-సి.కె.ప్రహ్లాద్

తరుణ్‌కు కృతజ్ఞతలు! నిజం! 60వ వడిలో భారత్ - మనం చాలా సాధించాం, మనం ఉత్సవం చేసుకోవాల్సిందే! న్యూయార్క్‌లో మనకు, ఒక వారమంతా వినోదం వుంటుందని నాకు తెలుసు. మనం ఆ ఉత్సవం చేసుకునేటప్పుడు ఆ తర్వాత ఏమిటి? అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలని నేను సూచిస్తున్నాను. 60వ వడిలో భారత్ ఉత్సవాన్ని మనం జరుపుకునేటప్పుడు, మనం సాధించినవన్నీ గతమయిపోయాయి అని మనం జ్ఞాపకం చేసుకోవాలి. ఏమయినప్పటికి నాయకత్వం అనేది భవిష్యత్తు గురించి మరియు మార్పు గురించి వుంటుంది. నాయకత్వం అనేది ఆశ గురించి వుంటుంది. అందువల్ల నేను గడచిన 60సంవత్సరాల మీద దృష్టిపెట్టకుండా, భవిష్యత్తుమీద కేంద్రీకరించాలని నిర్ణయించుకున్నాను. నేను 60వ వడిలో భారత్ మీద కాదు, 75వ వడిలో భారత్ మీద కేంద్రీకరిస్తాను. మొదటి 60సంవత్సరాల మీద ఆధారపడి, రాబోయే 15 సం॥రాలలో మనం ఏమి సాధించగలమనేదానిమీద నా కేంద్రీకరణ వుంటుంది. ఆ కాలంలో ఈ లక్ష్యాల సాధన కోసం ఏమి కావాలి? అనేది మరింత ముఖ్యమైనది.

గతిశీలమైన, న్యాయసమ్మతమైన 75సంవత్సరాల భారతాన్ని నిర్మించడం కోసం ఒక వ్యక్తి ఆశావాదాన్ని, ఒక వ్యక్తి యొక్క ఆసక్తులను మరియు ఒక వ్యక్తి దృక్పథాన్ని మీతోనేను పంచుకుంటాను. 75వ వడిలో భారత్ ఎలా వుండవచ్చు అనే దానితో ప్రారంభించాలని నేను అనుకుంటున్నాను. దాని అంతర్నిహిత శక్తిపట్ల మనకు స్పష్టత లేకుండా, ఒక కష్టభరిత ప్రయాణాన్ని చేపట్టడం కష్ట భరితంగానే వుంటుంది. అవతరిస్తోన్న ప్రపంచక్రమానికి భారతదేశం చురుగ్గా రూపాన్నివ్వగలదని మరియు ఇవ్వాలని నేను విశ్వసిస్తున్నాను. భారతదేశం తగినంత ఆర్థిక బలాన్ని, సాంకేతిక సామర్థ్యాన్ని మరియు నైతిక నాయకత్వాన్ని పొందాలని ఇది డిమాండు చేస్తుంది. ఆర్థిక బలం మరియు సాంకేతిక పరిణితి మాత్రమే సరిపోదు. సోవియట్ యూనియన్ మరియు నాజీ జర్మనీలు ఆర్థిక మరియు సాంకేతిక బలం కలిగి వుండే వని మనకు తెలుసు. అవి వైఫల్యం పొందాయి. నైతికత అనేది నాయకత్వంలో అంతర్భాగం. భారతదేశం తన భవిత వ్యం దిశలో సాగించే ప్రయాణంలో ఈ మూడు అంశాలన్నిటికి సమపాళ్లలో ప్రాధాన్యత నివ్వబోతున్నాను.

**75వ వడిలో భారతదేశ సామర్థ్యం**

1.భారతదేశం తన జనాభాను ఒక స్పష్టమైన అనుకూలతగా మరల్చుకుంటుంది. 200 మిలియన్ల కాలేజి పట్టభద్రులతో ఒక పునాదిని, ప్రతి విభాగంలోనూ పట్టభద్రులయిన ప్రజానీకంగల ఒక శాఖను నిర్మించుకోగల సామర్థ్యం భారతదేశానికుంది. భారత దేశ జనాభాలో ఇది 16% మాత్రమే! ఇంకాను 500 మిలియన్‌ల ధృవీకరించబడిన , సాంకేతిక నిపుణులుండడం నేను చూడాలనుకుంటున్నాను. ఈ లక్ష్యాన్ని ప్రాధాన్యతగా నాయకులు కేంద్రీకరించినట్లయితే పదిహేను సంవత్సరాలలో ఇది సాధ్యమవుతుంది. దీని అర్థం ఏమిటో ఆలోచించండి! ప్రపంచమంతటిలో ఎక్కడకన్నా అతిపెద్దదయిన, సాంకేతిక శిక్షణపొందిన మానవశక్తి సమూహం భారతదేశం కలిగివుంటుంది. అంతర్జాతీయ నాయకత్వానికి ఇది ప్రారంభ స్థానమవుతుంది. భారతదేశం తన విద్యా లక్ష్య సాధనలో విఫలమయినట్లయితే, భారతదేశం కోసం నా తదుపరి ఊహ వాస్తవీకరణ పొందజాలదు.

2.100 ఫార్ట్యూన్ సంస్థలలో కనీసం 30 వాటికి భారతదేశం నివాసమయి వుండాలి. ఇది సాహసోపేతమయిన లక్ష్యమని నాకు తెలుసు కాని ఇది సాధ్యమయ్యేదే!

3. ప్రపంచ వాణిజ్యంలో భారత్‌వాటా 10 శాతం వుంటుంది. భారతదేశం పొదగలదు. మన మనోదృక్పథాన్ని మనం మార్చుకోవాలి. వాస్తవానికి 1997సం॥లో ఆసియా సంక్షోభం ప్రభావం భారతదేశం మీద పడనందుకు భారతీయులు ఎంతగానో గర్వించారు. అదొక విచారకరమైన వ్యాఖ్యానమని, ఒకవేళ భారత్ కనుక మిగతా ప్రపంచంతో సంబంధం కలిగియుండుంటే, ఆ సంక్షోభ ప్రభావాన్ని అనుభవించి యుండేదని నేను ఆ సమయంలో అన్నాను. మిగతా ప్రపంచం భారతదేశం సంబంధం కలిగివుండాలి. ఇతరులను ప్రభావితం చేయడం మరియు అంతకన్నా ముఖ్యమైనదేమిటంటే ఇతరులనుండి నేర్చుకోవడానికి ఇది ప్రాతిపదికగా, ఇదొక క్లిష్టమైన అడుగుగా వుంటుంది.

4. భారతదేశం అంతర్జాతీయ నూతనావిష్కరణలకు ఒక మూలమవుతుంది. నూతన వ్యాపారాలు, నూతన సాంకేతికతలు మరియు నూతన వ్యాపార నమూనాలు. దీనితాలూకు తొలిసాక్ష్యాలు ఇప్పటికే వచ్చి వున్నాయి. నూతన వ్యాపార నమూనాలకు భారతదేశం నివాసమవడం బాగా పెరుగుతుంది. అతి స్వల్ప సాంద్రతలో పెట్టుబడి, చాలా

తక్కువగా స్థిర ధరలు, మరియు స్థిర ధరలను చలన శీల ధరలలోకి మార్చుచేయడం.(ఎయిర్‌టెల్ విషయంలోలాగా). ఈ పిరమిడ్‌కు అడుగుభాగమయిన 800 మిలియన్‌ల భారతీయులు, నూతనావిష్కరణలకు ఒక ప్రధాన మూలాధారంగా మారతారు.

5. కళలు, సైన్స్ మరియు సాహిత్యాలు వికసించడానికి భారతదేశం కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. పదిమంది నోబుల్ పురస్కార గ్రహీతలు భారతదేశానికి ఎందుకు వుండకూడదు?

వేరేచోట్ల భారతీయులు చేసిన కృషికన్నా భారతదేశంలో చేసిన కృషికి లభిస్తే అది చాలా మంచిదని నేను దీనికి అదనంగా చేర్చదలచుకున్నాను.

6. భిన్నత్వంతో ఎలా సర్దుకోవాలి అనే దానిలో భారతదేశం ఒక గీటురాయిగా మారుతుంది. సార్వజనీకత మరియు సంకీర్ణతల ఆచరణలో అది ఒక గీటురాయిగా మారుతుంది. అన్ని ప్రధాన మతాలు 15 ప్రధాన భాషలు మరియు వందలాది మాండలికాలు మరియు ఒక సంక్లిష్ట పరిధిలో సంస్కృతులు, ఆహారపు అలవాట్లు మరియు క్రతువులు నివాసమైన భారతదేశం ఆశించదగ్గ భిన్నత్వమంతా కలిగివుండడం వలన భారతదేశానికి ఆ అవకాశం వుంది. భిన్నత్వం మరియు సంకీర్ణతలను ఆచరించడానికి భారతదేశం కనుక ఒక ప్రయోగశాల కానట్లయితే వేరే వేరే ఏదీ కాలేదు. భారతదేశం ప్రపంచానికి ఒక ప్రయోగశాల.

ఈ జాబితాకు ఎవరయినా ఇంకా చేర్చవచ్చును. నేను గుర్తించిన ఈ ఆరు పెద్ద అవకాశాలను సాధించినప్పుడు, ప్రపంచమంతటా భారత దేశం పలుకుబడి మారి పోతుంది. భారతదేశానికి ఆ సామర్థ్యం వుంది. ఈ సామర్థ్యం కనుక మీలో ఆసక్తి రేకెత్తించినట్లయితే మనం రెండవ ఆసక్తికరమైన ప్రశ్నకు వెళ్లవచ్చును. అక్కడకు మనం ఎలా చేరుతాం? మనం ఏ సూత్రాలతో మొదలు పెట్టాలి?

**ప్రధాన సూత్రం:**

నేను మూడు సూత్రాలను సూచించదలచుకున్నాను. మొదటిది 'వాణిజ్య పరివర్తన'. చాలా మంది మనకు వనరులు లేవని, 75వ వడిలో భారత్ సామర్థ్యం వాస్తవీకరణ పొందలేదని అంటారని నాకు తెలుసు. ఏడు సంవత్సరాల క్రితం నేను 10% అభివృద్ధి లక్ష్యాన్ని సూచించినట్లుగా నాకు జ్ఞాపకం వుంది. చాలా మంది సీనియర్‌లు మరియు అత్యంత విజ్ఞానపరులైన అధికారులతో సహా భారతదేశంలోని చాలా మంది, 10% అభివృద్ధికి మనకు వనరులు లేవని అన్నారు. మన ఆశలకు, వనరుల మధ్య సమతూకాన్ని సాధించడమే కాని, వనరులనేవి ఇక్కడ విషయం కాదు. ఉద్దేశపూర్వకంగా, ఆశలు మరియు వనరుల మధ్య సరిపడక పోవడం వల్లనే, నూతనఆవిష్కరణలు మరియు వాణిజ్య శక్తి సృష్టించబడుతుందనేది ఈ గదిలో గల ప్రతి వాణిజ్యవేత్తకు తెలుసు. ఒక దేశంగా భారత్‌కు ఉన్నతమైనటువంటి మరియు పంచుకోగల ఆశలు కలిగివుండాలి. పోయినసారి 1929లో కాంగ్రెస్ పార్టీనేతలు పూర్ణస్వరాజ్‌ను లక్ష్యంగా ప్రకటించినప్పుడు ఒక దేశంగా పంచుకోగల ఆశలు ఆమెకున్నాయి. అప్పటినుండి కూడా భారతదేశం, ప్రతి భారతీయుడు పంచుకోగల ఆశ ఏనాడు కలిగి లేదు. భారతదేశాన్ని మార్చడానికి, పంచుకోదగ్గ ఒక ఆశనేది ప్రాథమికమైనది. అందుబాటులోని వనరులకన్నా పెద్దదయిన ఒక ఆశను నెరవేర్చుకోడానికి రెండే రెండు మార్గాలున్నాయి. వనరుల వినియోగం - ప్రతి ఒక్కరికి మరియు ఖర్చు చేసిన ప్రతిరూపాయకు అధికంగా వచ్చేలాగా చూడడం. ప్రత్యామ్నాయంగా ఒకడు ఆటను మార్చడం మరియు తనకు అనుకూలంగా మార్చుకోవడంగా వుంటుంది. గాంధి యొక్క మేధస్సు అలా వుండేది. బ్రిటిష్‌కు వ్యతిరేకంగా సాంప్రదాయక సాయుధ పోరాటం కాదు, శాంతియుత సత్యాగ్రహం! రెండవ సూత్రం కూడా సమాన ప్రాముఖ్యం గలది. మనం గత 60 సంవత్సరాలుగా చేసినవి లేదా గత 10సం။రాల వయినా పోలికలు తలుస్తూంటే మనం 75వ వడిలో భారత్ సామార్థ్యాన్ని పొందలేము. నీవు ఇక్కడి నుండి(ప్రస్తుత స్థాయి నుండి) అక్కడకు (75వ వడిలో భారత్) చేరలేవు. నేను మొదటిగా వర్ణించినట్లుగా 75వ వడిలో భారతదేశాన్ని ఊహించుకోవాలి, అప్పుడు ఆ భవిష్యత్తును మలచుకోవాలి. గతాన్ని స్మరించుకోవడం కన్నా భవిష్యత్తును మలచుకోవడం ప్రాథమికమైనది. ఆ కారణం చేతనే 75వ వడిలో భారత్‌ను వర్ణించడంతోనే నేను మొదలుపెట్టాను. కాని దానర్థం మనం ఇక్కడినుండి అక్కడకు ఒక్క అడుగులో వెళతామని కాదు. సరైన దిశలో చిన్న అడుగులు మరియు స్పష్టమైన అడుగులు మనం వేయాల్సి వుంటుంది. కొన్ని అడుగులు ప్రయోగాత్మకమైనవి వుండవచ్చును. మనం చిన్న అడుగులతోనే కదులుతాం కాని సత్వర సత్వర ప్రయోజన భావనతో కదులుతాము. మూడవదేమిటంటే అత్యుత్తమ ఆచరణల మీదనే కేంద్రీకరించవద్దు. ప్రతి వొక్కరూ మరొకరిని గీటురాయిగా తీసుకుంటే, మనం నాణ్యతలేని విధంగా తయారవుతాము. అందువల్లనే 'తర్వాతి ఆచరణలు' అనే దానిమీద

కేంద్రీకరించాలని నేను సూచిస్తాను. బలహీనమైన సంకేతాలను కూడా మనం బలోపేతం చేయాలి. ఒక నూతన అవకాశాన్ని చూడాలి మరియు వాటిని అనుసరించడానికి ధైర్యం కలిగి వుండాలి.

6. ఈ మూడు సూత్రాలు సులభమైనవి కాని భారతదేశాన్ని పునరుజ్జీవింపజేయడానికి ఒక విధాన రూపంగా శక్తివంతమైనవి. మనం వీటితో మొదలుపెట్టాలి.

ఎ) ఆశలు వనరులు

బి) భవిష్యత్తును మలచుకోవడం

సి) తదుపరి ఆచరణలమీద కేంద్రీకరణ

ఈ సూత్రాలు మనం ఇక్కడ ఇప్పుడేను మరియు భవిష్యత్తు గురించి మనం తప్పకుండా విభిన్నంగా ఆలోచించాల్సిన అవసరాన్ని కలిగిస్తాయి. అది మనం ఒక ప్రత్యేక దృక్పథం అభివృద్ధి చేసేటందుకు బలవంతం చేస్తుంది. భారతదేశానికి సాహసోపేతమైన మరియు శక్తివంతమైన భవిష్యత్తును, అందురు పంచుకోగల ఒక దృక్పథం లేకుండా సృష్టించలేము. క్రమానుగతంగా పెరగడం మనల్ని అక్కడ చేర్చలేదు. మనం ఏదో గాయాలకు పట్టీలు కట్టే పరిష్కారాలకు ప్రయత్నించరాదు. ప్రపంచంలో నాయకుడిగా అవడానికి, నూతనావిష్కరణ మరియు వాణిజ్యం తోడ్పాటుతో ఆశలపట్ల నిబద్ధతను పంచుకోవడంతో ప్రారంభించాలి.

**అభివృద్ధి నేపధ్యం:**

ఏ సామాజిక - రాజకీయ మరియు ఆర్థిక నేపధ్యాలలో మనం దీన్ని సాధించాల్సి వుంటుంది? రాబోయే 10, 15 సం॥రాలలో భారతదేశంలో చర్చ శీఘ్రంగా మారుతుందని నేను విశ్వసిస్తున్నాను. భారతదేశం తన సామర్థ్యాన్ని వాస్తవీకరించాలంటే, నేను గుర్తించిన ఆరు రంగాలలో చర్చ దిశ మరియు నిర్ణయాలు కీలకమైనవని నేను గుర్తించాను. పరిగణలో తీసుకోవలసిన ప్రాంతాలు:

1. తీవ్ర పేదరికం నుండి ఆదాయ అసమానతలకు మారడం
2. ఆదాయ స్థాయిలనుండి జీవనశైలి కొలతలకు మారడం; ఆశల సార్వజనీయత
3. ధర-పనితీరు చట్రాన్ని మార్చడం
4. తక్కువ స్థాయి సాంకేతిక పరిష్కారాలనుండి సార్వజనీకంగా ఉన్నతస్థాయి సాంకేతిక పరిష్కారాలు అందజేయటంలోకి మారడం.
5. ఆవరణ జీవ శక్తి కొరకు ఉత్పత్తులు మరియు ఉద్యోగాలు కల్పించడం
6. పరిపాలన మీద కేంద్రీకరణ

భారతదేశంలాంటి విశాలమైన సంక్లిష్టమైన మరియు హెచ్చుస్థాయి బహుళత్వం గల దేశ ఆర్థికాభివృద్ధి కొరకు ఈ ప్రశ్నలన్ని కలిసి తీసుకున్నప్పడు ఒక కొత్త నమూనాకోసం తప్పనిసరిగా ఒత్తిడి తెస్తాయి. ఈ అభివృద్ధి నమూనాను 'తదుపరి ఆచరణ'గా అనడం ఉత్తమమైన వర్ణనగా వుంటుంది. ఎక్కడా కూడా ఇంత పెద్ద స్థాయిలో దాన్ని ప్రయత్నించలేదు. నమూనాలకోసం బయటకు చూడకుండా(ఉత్తమ ఆచరణలను గీటురాయిగా నిలవడం) భారతదేశంలోపల దాని మేధస్సులోపల నుండి తీసుకునేలాగా(స్వాతంత్ర్య ఉద్యమాలలో మనం చూసినట్లుగా) అది మనకు ప్రేరణ కలిగించాలి. ఆర్థికాభివృద్ధి కోసం తదుపరి ఆచారణను మనం కనుక్కోవాలి. భారతదేశం యొక్క తదుపరి దశ, దేశఅభివృద్ధికి నేపధ్యాన్నిచ్చేటువంటి ఈ బలమైన ధోరణులు ఒక్కోదాన్ని నేను క్రింద పరీక్షిస్తాను.

1. **తీవ్ర పేదరికం నుండి ఆదాయ అసమానతలకు మారడం:**

గత దశాబ్దంలో భారతదేశం తీవ్ర పేదరికాన్ని నాటకీయంగా తగ్గించింది. అయినప్పటికీ, ఇప్పటికీ భారతదేశంలో 380.6[iii] మిలియన్‌ల ప్రజలు, రోజు ఒక్కడాలర్ కన్నా తక్కువ మొత్తంతో జీవిస్తున్నారు. రోజుకు 1 డాలర్ కన్నా తక్కువతో జీవించడాన్ని నిర్వచించబడగా అది 'తీవ్ర పేదరికం'గా నిర్ధారించబడ్డ ప్రజలు రాబోయే 15 సం॥రాలలో మరింత తగ్గుతుందని ఊహించడం, క్షేమదాయకంగా వుంటుంది. 75వ వడిలో భారత్‌లో తీవ్ర పేదరికమనేది ఆధిపత్యం చలాయించే అంశంగా వుండకపోవచ్చును. అయినప్పటికీ దాని స్థానంలో మరింత కష్టమైన సమస్య తలెత్తవచ్చును. వేగవంతమైన ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థిక ప్రపంచీకరణల ముఖ్య పర్యవసానంగా, దాని లాభాలు పొందడంలో వెనకబాటుతనం, బలహీనతలుండవచ్చును. సమాజంలోని కొన్ని తరగతులు(ఐ.టి పరిశ్రమల్లో పనిచేసేటువంటివారు) లాభపడవచ్చును మరియు కొన్ని(గ్రామీణ భారతంలోని నిరక్షరాస్యులైన శ్రామికులు)

వెనుకబడవచ్చును. ఈ బలహీనతలనేవి సమాజంలో పలు నూతన విభజనలు సృష్టిస్తాయి. చదువుకున్నవారు, చదువుకోని వారు, పట్టణ మరియు గ్రామీణజనులు, దేశంలోని ప్రాంతాలమధ్య తోపాటు జాతుల సమూహాల మధ్య విభజనలు మొదలైనవి,. దాని పర్యవసానంగా ఆదాయ అసమానతనేది సామాజిక ఉద్రిక్తతలకు మూలకారణమవుతుంది. ఇది భారతదేశానికి చెందిన ప్రత్యేక ధోరణి కాదు. ఇది చైనా, బ్రెజిల్ మరియు దక్షిణాసియావంటి వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థలన్నిటికి వాస్తవమవుతుందని నేను అదనంగా చెప్పాల్సి వుంటుంది. వేగంగా వ్యవస్థాగత సర్దుబాట్లు చోటుచేసుకుంటున్న అమెరికా సంయుక్త రాష్ట్రాల వంటి వ్యవస్థలకు కూడా ఇది వాస్తవికంగానే వుంటుంది.

జిని కో-ఎఫిషిఎంట్‌తో కొలిచినప్పుడు పెరుగుతున్న అసమానతలను ఈ క్రింది పట్టిక చూపిస్తోంది.

| అసమానత ప్రమాణం<br>జిని కో-ఎఫిషియంట్ | | | | | |
|---|---|---|---|---|---|
| | అమెరికా | చైనా | ఇండియా | బ్రెజిల్ | ద.ఆఫ్రికా |
| 1985-86 | 41.6 | 22.4 | 32.0 | 59.3 | |
| 1989-91 | 42.7 | 34.1 | 32.1 | 64.0 | |
| 1995-1996 | 45.0 | 39.0 | 33.8 | 60.2 | |
| 1999-2001 | 46.3 | 42.0 | 36.0 | 59.6 | |
| 2006 | 46.9 | 47.0 | 39.5 | 57.2 | 59.0$^{+}$ |
| తలసరి జిఎన్ఐ పిపిపి | $43.555 | 7,600 | 3,800 | 8,600 | 13,000 |
| 200 ర్యాంక్ | 8 | 81 | 126 | 69 | 121 |
| హెచ్‌డి ఇండెక్స్(177) | | | | | |

ఒక ఆర్థిక వ్యవస్థలో వేగవంతమైన ఆర్థికాభివృద్ధి మరియు ప్రాథమిక వ్యవస్థాగత సర్దుబాట్ల ఫలితంగా ఆదాయ అసమానత వస్తోందని మనం చూడవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రాలు కూడా దీనికి అతీతం కాదు. మనం అసమానతా ప్రమాణాల్లో ఆదాయం ఒక్కదాన్నే తీసుకుంటే భారతదేశం అంత చెడ్డగా ఏమీ కనబడదు. కాని ఇంకా రెండు ప్రమాణాలు తలసరి ఆదాయం(కొనుగోలు శక్తి సామ్యంలో కొలవబడుతుంది, (పర్చేజింగ్ పవర్ పారిటి-పిపిపి)(స్థానిక కొనుగోలు శక్తిని వాస్తవంగా ప్రతిబింబించేటందుకోసం) మరియు అవకాశాలలో అసమానతకు ప్రమాణంమైన మానవ అభివృద్ధి సూచికను గమనించండి. ఈ రెండు ప్రమాణాల్లోను భారతదేశం చివరలో వుంటుంది. అందువలన భారతదేశ ప్రజలు అశాంతితో వుండడంలో ఆశ్చర్యం లేదు. ఒక శక్తివంతమైన కలయికతో భారతదేశం వ్యవహరించాల్సి వుంటుంది.

- ఎ) తక్కువ తలసరి ఆదాయం
- బి) తన మానవవనరుల శక్తిని అభివృద్ధి చేయడంలో పేలవమైన రికార్డు - ఉన్నత అవకాశాలను కలగచేయగల విద్య మరియు ఆరోగ్యం
- సి) అస్తవ్యస్తమైన లాభాలు(ఆదాయ అసమానతలు) సృష్టించే వాతావరణం
- డి) భారతదేశం చాలా భాగం యువ జనాభా కలిగి వుంది. 52.3%[iv] కన్నా ఎక్కువ ప్రజలు 25సం॥ వయస్సు లోపలనే వున్నారు. 2025నాటికి కూడా భారతదేశం లోని 41.8[i] శాతం 25సం॥ల లోపలనే వుంటారు.

ఈ విషయాల సంకలనంతో ఎలా వ్యవహరించాలి అనేది భారతదేశం ఆలోచించాలి. ఆదాయాన్ని పెంచడంతో తీవ్ర పేదరికాన్ని నిర్మూలించాలా, మరియు ఆర్థిక సోపానాలలో పైకి ఎగబాకడానికి అవకాశాలు సృష్టించాలా - ఆదాయ చలనశీలత - మరియు ఆశ కల్గించాలా? అనే వాటి మీద భారతదేశం కేంద్రీకరించాలా లేదా ఆదాయ అసమానతలను తగ్గించడం మీద ప్రజావిధానాలు కేంద్రీకరించాలా? వ్యవహార క్రమంలో మొదటిది ఏమిటంటే, పేదరికం(ఆదాయస్థాయి), అవకాశ లేమి(ఆదాయ చలనశీలత)మరియు ఆదాయ అసమానతల మధ్య తేడాల పట్ల స్పష్టంగా వుండాలని నేను విశ్వసిస్తున్నాను. భారతదేశంలో బహిరంగ చర్చలలో ఈ తేడాలు చూపరు. దాని ఫలితంగా మన అవగాహనలు, మనం పరిష్కరించాల్సిన అవసరం గల సమస్యల మీద నిశితంగా కేంద్రీకరించడం లేదు. మనం ఇంతవరకు చేసినదానికన్నా మరింత వేగంగా ఆదాయచలనాన్ని సృష్టించాలని నా ఎంపికగా వుంది. ఇది విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధిపట్ల తీవ్ర నిబద్ధతకు పిలుపు నిస్తుంది. దీని అర్థం సామాన్యమైన అభివృద్ధి (10%మించి) కాదు, వేగంగా ఉద్యోగాలు సమీప భవిష్యత్తులో సంవత్సరానికి 10 మిలియన్‌ల కన్నా అధికంగా[v] సృష్టించడంగా వుంటుంది. ఆదాయ అసమానతల నుండి

తలెత్తే ఉద్రిక్తతలకు ఆదాయ చలనశీలతనేది సమర్థవంతమైన విరుగుడుగా వుంటుంది. ధనికుల మీద పన్నులు విధించడం మరియు పేదలకు సబ్సిడీలు ఇవ్వడం వంటి సాంప్రదాయ దృక్పథాలకు తిరిగిపోవడంలో దీని జవాబు లేదు. ప్రతివాడిని పేదవాడిగా వుంచడంతో మనం ఆదాయ సమానతలు కలిగి వుంటామనే కమ్యూనిస్టు మరియు సోషలిస్టు పిడివాదాలకు, మనం వెనక్కు వెళ్ళ దలచుకోలేదు. వేగవంతమైన ఆదాయ చలనశీలత మరియు తక్కువ ఆదాయ అసమానతలు గల శీఘ్ర ఆర్థికాభివృద్ధి మనకు కావాలి.

ఈ చర్చను వివిధ మార్గాల్లో నడిపించవచ్చును. ఉదాహరణకు, పేదలకు ప్రపంచీకరణ మంచిదా లేదా చెడ్డదా అని నన్ను తరచుగా అడగడం జరుగుతుంటుంది. నేను దాన్ని తప్పు ప్రశ్న అంటాను. **ప్రపంచీకరణను అందరికీ పనిచేసేలాగా ఎలా చేయాలి** అనే ప్రశ్నను మనం అడగాల్సిన అవసరం వుంది. జవాబును ఎలా కనుక్కోవాలి, అనే దానికి మనం ప్రశ్నను ఎలా అడుగుతున్నాము అనేది చాలా ముఖ్యమైనదిగా వుంటుంది. ప్రపంచీకరణ గురుత్వాకర్షణ శక్తి లాంటిది. గురుత్వాకర్షణ శక్తిని తిరస్కరించడం, అసంగతమైనది. మనం గురుత్వాకర్షణ శక్తిని అధిగమించాలి, మరియు విమానాన్ని తయారు చేయాలి. అంతరంగిక అభివృద్ధి సబ్సిడీల గురించి కాదు. అది ప్రోత్సాహకరమైన అవకాశాలు సృష్టించడం గురించి వుంటుంది. భారతదేశం, మరియు చైనా రెండూ కూడా వేగవంతమైన అభివృద్ధిలో వున్నాయి. అవి రెండూ కూడా అంతరంగిక అబివృద్ధి(భారత్), సామరస్య సమాజం(చైనా) సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నాయి. భారతదేశం ఈ రంగంలో నూతనావిష్కరణ చేయాలి.

## 2. ఆదాయ స్థాయిలనుండి జీవన శైలికి మారడం! ఆశలకు సార్వజనీకత

అభివృద్ధి సాహిత్యం మరియు ఆలోచనలలో తలసరి ఆదాయం మీద చర్చ, ఆధిపత్యం వహిస్తుండగా అది ప్రజలు ఎలా జీవిస్తున్నారు మరియు వాళ్ళు ఏమి ఆశిస్తున్నారు అనే దాని మీద చాలా తక్కువగా దృష్టిసారిస్తుంది. పేదరికానికి గల మానవకోణం ప్రజల ఆశలు వెనకపట్టు పడుతున్నాయి. ఉదాహరణకు రోజుకు 2 డాలర్లతో జీవించడాన్ని గమనించండి. ఏ వ్యక్తి అతడు లేదా ఆమె తానొక్కడే జీవించడు. ప్రజలు కుటుంబాలలో జీవిస్తారు. ఐదుమందిగల ఒక కుటుంబాన్ని మనం తీసుకుంటే రోజుకు 2 డాలర్ల కాస్తా, రోజుకు పది డాలర్లు మరియు 3,650 డాలర్లు అవుతుంది. అనగా ఆ కుటుంబానికి సంవత్సరానికి రూ.1,46,000లు వస్తాయి. గుర్తించదగ్గస్థాయిలో వున్నటువంటి రోజుకు 2 డాలర్లతో జీవించేవారే బారతదేశంలో వినియోగదారుల సారథ్యంలోని అభివృద్ధికి పోషకులనేది మనం గుర్తించాలి.
ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌లు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, వస్త్రాలు, ప్రయివేటు రంగంలో ఆరోగ్య సంరక్షణ మరియు విద్య వంటి వాటిలో అభివృద్ధి ఈ కుటుంబాలకు ఎంతో రుణపడి వున్నాయి. భారతదేశంలో ఆదాయ చలనశీలత మరియు అసమానతలను కొలవడానికి, సముచితమైన ప్రమాణాలమీద కేంద్రీకరించాల్సిన అవసరముంది. అది ఆదాయమా లేదా జీవన శైలినా? ఉదాహరణకు ముంబాయిలోని ఒక మురికివాడయిన ధారవిలో చుట్టు ఒకసారి నడుస్తూ తిరిగినట్లయితే, గుడిసెలో గల ప్రజలు కలర్‌టెలివిజన్ కలిగియుండడాన్ని మనం చూసే అవకాశం వుంది. వాళ్లు ఒక కుక్కర్, ఒక సెల్‌ఫోన్, ఒక ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టె, ఒకఫాన్, మరియు ఒక చిన్న రిఫ్రిజిరేటర్‌ను కూడా కలిగివుండవచ్చును. ఉపరితలం మీద కనబడేదానికన్నా వారి జీవనశైలి చాలా భిన్నంగా వుంటుంది. ఆధునిక మురుగు పారుదల, మంచినీరు లేదా మరుగుదొడ్లు వంటివి అందుబాటులో లేని మురికివాడ అది. జీవనశైలి ప్రమాణం అర్థం ఏమిటి, మరియు దాని మీద మనం ఎందుకు కేంద్రీకరించాలి? రాబోయే 20 సం॥లలో 30-35% భారతదేశం మురికి వాడల్లో నివసిస్తుంది. మనం వాటిని సాంద్ర జనాభా సమూహాలుగా పేర్కొనవచ్చును. భారతదేశం రెండవ మరియు మూడవ శ్రేణి పట్టణాలలో కూడా శీఘ్ర నగరీకరణ చెందడం వల్ల కలిగే సమస్యల మీద భారతదేశం ఆలోచించాల్సిన అవసరం వుంది. ఈ అభివృద్ధి అనేది ప్రధాన సామాజిక సమస్యలను పరిష్కరించడానికి నూతన అవకాశాలను కల్పిస్తాయా లేక వాటిని మరింత పెంచుతాయా?

ప్రజలు పట్టణాలకు వచ్చినప్పడు అవి చిన్న పట్టణాలు లేదా పెద్ద పట్టణాలు అయుండ వచ్చును. వాళ్ల ఆశలు నాటకీయంగా మారిపోతాయి. వాళ్ళు ధనికులను గీటురాయిగా చూస్తారు. ప్రచార బోర్డులు, టెలివిజన్ మరియు ఇతర మాధ్యమాలందించే జీవనశైలి సమాచారం వాళ్ల దృష్టిలోకి వస్తుంది. వాళ్ల ఆశలు మారినంత వేగంగా వాళ్ల ఆదాయాలు మారకపోవచ్చును. పెరుగుతున్న ఆశలు, మరియు ఆయా ఆశలను నెరవేర్చగల ఆదాయాల మధ్యగల అంతరం అనేది గుర్తించ దగ్గ రీతిలో సామాజిక అశాంతికి దారితీయవచ్చును. సామాజిక అశాంతులకు ప్రాథమిక మూలమయిన **జీవనశైలి** అసమానత మీద కేంద్రీకరించాలని నేను సూచిస్తున్నాను. ఈ సమస్యను ఏదో ఆదాయ అసమానతగానే కాకుండా, జీవనశైలి అసమానతలుగా భావించినప్పడే మనం ఈ సమస్యకు పరిష్కారాన్ని పొందగలము.

**3.'ధరలు-నిర్వహణ'ల ఆవరణను (ఎన్‌వెలోప్)ను మార్చడం.**

సమస్యల కలయిక - తక్కువ ఆదాయాలు, ఉన్నత ఆశలు, మరియు ఆదాయ అసమానతలు, ఎవరికయినా ఒక క్షణం నిరాశ కల్గించవచ్చును. ఈ పెను సమస్యలతో ఏకకాలంలో మనం ఎలా సరితూగగలం? అది సాధ్యమేనని నేను విశ్వసిస్తున్నాను. అన్ని వస్తువులు మరియు సేవల ధరలు-పనితీరుల స్థాయిలలో ప్రాధమిక మార్పు మీద మనం కేంద్రీకరించాలి. ప్రయివేటు మరియు ప్రభుత్వంలోగల సంఘటిత రంగం, ధనికులు మరియు ఉన్నత వర్గాల వారి కోసం వస్తువులు మరియు సేవలు అభివృద్ధి చేసింది. పేదలు, ఈ పిరమిడ్‌లో అడుగున గల వినియోగదారులు మరియు ఉత్పత్తిదారులు సంఘటిత రంగంలో అధిక భాగం యొక్క రాడార్ తెర క్రిందనే వున్నారు. అందువలన మనం వస్తువులు మరియు సేవల ఆవరణను, 'ధరలు-పనితీరు'(విలువ) గ్రాఫ్‌ను కనక మనం గీస్తే, మనం ఈ క్రింద (ఎడమ ప్రక్కన) గల చిత్రంలో వున్న పరిస్థితి కలిగి యుంటాము.

**మారుతున్న విలువల సమీకరణం**




**మారుతున్న విలువల సమీకరణం**




సాంప్రదాయంగా పేదలు, మధ్యతరగతి మరియు ధనికులను ప్రత్యేక విభాగాలుగా చూడడం జరుగుతోంది. వస్తువులు మరియు సేవలను విభిన్నమైన పనితీరు లక్షణాలతో అభివృద్ధి చేయబడుతున్నాయి. వాడకం, ఉద్వేగం మరియు సౌందర్య పరకోణాలలో పని తీరుతేడా వుంటోంది. పని తీరు స్థాయిమీద ధర ఆధారపడి వుంటుంది. మీ చర్మానికి మంట పుట్టించే డిటర్జెంట్ పేదలకు ఆమోదంగా వుంటుంది. జీవ సంబంధిత తిరోగమన ఇంధనం ఆమోదించబడుతుంది. గ్రామీణ పేదలకు ఎల్‌పిజి అవసరం లేదు. పేదలనుండి ధనిక తరగతులకు పోతున్నప్పడు కనబడకపోయిన "ధర-పనితీరు" (విలువ)ల స్పష్టమైన సామ్యం వుంటుంది. పేదలు వినియోగదారులుగా మారడంతో దృశ్యం నాటకీయంగా మారిపోయింది. పనితీరు మరియు ఉద్వేగ నాణ్యతల త్యాగం చేయకుండా నూతన వినియోగదారులు భరించగలగడంతో విలువ సమీకరణం మారిపోయింది.30 డాలర్లు క్యాటరాక్ట్ సర్జరి, 30 డాలర్లు సెల్‌ఫోన్, 0.01 డాలర్లు షాంపు సాచెట్, 2500 డాలర్లు కారు, 100 డాలర్లలో కంప్యూటర్, 25 డాలర్లలో హోటల్ గది వంటివన్నీ గూడ విలువ సమీకరణం నాటకీయంగా మారిందనడానికి ఉదాహరణలు. ఈ పద్ధతి మరింత వేగవంతమవనున్నది. పెరుగుతున్న ఆదాయ అసమానతలకు, ఈ జీవన శైలి సమానతను సృష్టించే సామర్థ్యాలను పెంచడం ద్వారా విరుగుడు కల్పిస్తోంది. ప్రపంచమంతాగల ఉన్నత సాంకేతిక మార్కెట్‌ల స్వభావాన్ని మార్చడం ద్వారా, ఈ ధోరణికి మరింత మద్దతు నివ్వవచ్చు.

**4. తక్కువ సాంకేతిక పరిష్కారాల నుండి, ఉన్నత సాంకేతిక పరిష్కారాలు సార్వజనీకంగా అందుబాటులోకి రావడానికి మారడం**

పట్టిక -3లో, చూపినట్లుగా ఉన్నత సాంకేతిక విడిభాగాలలో పనితీరు అభివృద్ధిలో నాటకీయ అభివృద్ధి గమనిద్దాం.

## ఎవరు వూహించని దానికన్నా వేగంగా పనితీరు ఎన్‌వోలోప్‌లు మారుతున్నాయి

| | 1970 | 80 | 90 | 2006 |
|---|---|---|---|---|
| 1. ట్రాన్సిష్టర్/చిప్స్ | $10^3$ | - | $10^6$ | $10^9$ |
| 2. మైక్రో డివైజ్‌ల పరిణామంలో తగ్గుదల | - | $10^{-1}$ | - | $10^{-6}$ |
| 3. కంప్యూటింగ్ శక్తి | - | - | $10^{-1}$ | $10^{15}$ |
| 4. విస్‌ఐటి యొక్క ధర(1000 డాలర్లు) | - | - | 1 | 1M |
| 5. డిఎన్‌ఎ సీక్వెన్స్ వెల(డాలర్లు/బిఎస్‌ఇ జత) | - | - | 10 | 0.05 |
| 6. మేగ్నటిక్ డాటా స్టోరేజ్(బిట్స్/డాలర్) | $10^4$ | - | - | $10^{11}$ |

మూలం : రేకర్జ్‌వెల్

ఉన్నత సాంకేతికతలో యూనిట్ ధర, మారుతుండడంబట్టి ఉన్నత సాంకేతికతగల వస్తువులు మరియు సేవలను పేదలుకూడా భరించగలరని అర్థమవుతోంది. చాలా తక్కువ వ్యవధిలో సెల్‌ఫోన్ లేదా ఐ పాడ్ అయుండవచ్చును. ఎన్నో నూతన సంపద వనరులు, గూగుల్ వంటి వాటిద్వారా సమాచారం అందుబాటులో రావడం వంటి3వి వచ్చాయి. భారతదేశం వంటి అభివృద్ధిలోకి వస్తున్న మార్కెట్‌లో పనితీరుల మీద వొత్తిడి వలన ఒక ప్రపంచవ్యాప్త ధోరణి సృష్టించబడవచ్చును. ధరలలో నాటకీయంగా తగ్గుదల మరియు ధరల వ్యవస్థలో ప్రాథమికంగా పునరేకీకరణ జరగవచ్చును. వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఉదాహరణలు ఈ ప్రక్రియ ఇప్పటికే బాగా కొనసాగుతోందని నిరూపిస్తున్నాయి. ఈ రేటులో భారతదేశం చూస్తే ప్రతివొక్కరికీ ఆధునిక, సాంకేతిక పరిష్కారాలను కల్పించలేదనడానికి ఏ కారణం లేదు. అది శుభవార్త. మరింత మంది ప్రజలు వస్తువులు కొనగలరు. మరింతమంది జీవనశైలి కోసం వాళ్ల ఆశలు పూర్తి చేసుకోగలరు. ఈ రకంగా భరించే స్థాయిలో పెరుగుదల పరిణామమేమిటంటే, వినియోగంలో విస్ఫోటనం తేగల అభివృద్ధి సృష్టిస్తుంది. ఈ అతి పెద్ద మార్కెట్ అవకాశం పర్యావరణంకు గుర్తించదగ్గ సమస్యలు కల్గిస్తూ దానినుండి అది డిమాండ్లు పెడుతుంది.

5. ఆవరణ వ్యవస్థ శక్తికోసం వస్తువులు మరియు ఉద్యోగాలు కల్పించడం:

800 మిలియన్‌లు గల భారతీయులు మైక్రో-వినియోగదారులు మరియు మైక్రో వుత్పత్తి దారులు అయినట్లయితే ఏమి జరుగుతుంది? పర్యావరణ ప్రభావాలు చాలా ప్రాధాన్యత గలిగినవి అవుతాయి. అది నీళ్లు కావచ్చు, శక్తి వ్యర్థాలు మరియు ప్యాకేజింగ్ లేదా భూ వినియోగం, అన్ని ఆవరణ వ్యవస్థల వొత్తిడికి గురవుతాయి. కొనసాగడమనేది బహుళ కోణాల్లో వుంటుంది. అది శక్తి లేదా నీరు మాత్రమే కాదు. అది వ్యర్థం మాత్రమే కాదు. దురదృష్టవశాత్తు ఆవరణ వ్యవస్థపై వొత్తిడులనేవి పేదలనే ముందుగా దెబ్బతీస్తాయి. మొదటగా అది ట్యాంకుల్లో నీటి ధర కావచ్చు లేదా వండడంలో జీవసంబంధిత వాడకంతోశ్వాస వ్యాధులు లేదా కలుషిత త్రాగునీరువల్ల కడుపులో అనారోగ్యం కావచ్చును.

భారతదేశంలోనే కాకుండా ఆవరణ వ్యవస్థలమీద శీఘ్ర అభివృద్ధి- వినియోగం మరియు ఉత్పత్తి - ప్రభావం ప్రపంచమంతటా కూడా క్లిష్టమైనదని మనం అర్థం చేసుకోవాలి.[vi] ఆవరణ వ్యవస్థకు నష్టమనేది సరిహద్దులను గౌరవించదు. ఆవరణ వ్యవస్థలపాత్రను మనం రెండు విభాగాలుగా మనం పరిగణించవచ్చును. ఆహారం మరియు నీరు అందజేయడం, దాన్ని అందజేయడం అని అనాలి. రెండవది ఈ సహజ పెట్టుబడి లేదా సహజ వనరులను మనం ఎలా నియంత్రించగలం? లేదా రక్షించగలం? ఉదాహరణకు మనల్ని మనం  వరదల వంటి ప్రకృతి భీభత్సాల నుండి రక్షించుకోగలం. ఉదాహరణకు మనం ముంబాయిలోని మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచి, వర్షాకాలంలో భారీవర్షాలను ఎదుర్కొనేలా చూడవచ్చును. మలేరియాలాంటి రోగాల వ్యాప్తిని మరింత బాగా నియంత్రించవచ్చును. అడవుల నిర్మూలనను అదుపుచేయవచ్చును. చివరగా ప్రకృతి ఫలాలయినటువంటి - అందమైన సరస్సులు, మంచుతోనిండిన పర్వతాలు, ఎత్తైన శిఖరాలు, మరియు సముద్ర తీరాలను ఆనందంతో ఆస్వాదించవచ్చును. జీవన నాణ్యతకు ప్రకృతి అదనంగా చేరుస్తుంది. ప్రకృతి ప్రసాదాన్ని అభివృద్ధి చేయడంలో ప్రపంచవ్యాప్తంగా మానవ నైపుణ్యం మార్పులు కనిపెట్టింది. ఎకరం నేలకు అధిక ఆహారాన్ని పండిస్తున్నాము. అందజేయడం ఎంతో కొంత పెరిగిందని మనం చెప్పవచ్చును.  ఏమయినప్పటికి సహజ పెట్టుబడిని నియంత్రణనేది

చాలా మిశ్రమ దృశ్యాన్ని అందజేస్తోంది. వరదలు, వర్షాభావం, అడవుల నిర్మూలన, మరియు నేల నాణ్యతలో తగ్గుదల అందరికీ తెలిసినవే! భారతదేశం శీఘ్రగతిన దీనితో ఒప్పందంలోకి రావాల్సి వుంది. బలహీనమైన నియంత్రణ మరియు అమలు వల్ల భారతదేశ సహజ పెట్టుబడికి ఏమి జరుగుతుందనేది చిత్రించే మ్యాప్‌లు మరియు ఉపగ్రహ ఛాయాచిత్రాలను నేను మీతో పంచుకోగలను. చాలా ప్రాంతాలలో వెంటనే శ్రద్ధ పెట్టాల్సిన అవసరంగల నాలుగింటిని నేను తీసుకున్నాను.

1.నీటి నాణ్యత, దాని లభ్యత మరియు అందుబాటు, వ్యవసాయం, పారిశ్రామిక మరియు కుటుంబ వాడకంల మధ్య మిశ్రమం

2.శక్తి

3.అటవీ నిర్మూలన మరియు

4.ఆరోగ్యం. ఆరోగ్యమనేది నీరు మరియు శక్తిలతో సన్నిహితంగా కలిసివుంటుంది.

అభివృద్ధిని కొనసాగించడం గురించి ఆలోచించకుడా, పేదరిక నిర్మూలననేది సాధ్యం కాదు మరియు ఈ రెండూను, సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. శక్తి, నీరు, ప్యాకేజింగ్, తలసరి వ్యర్థాలు, కోరకున్న ప్రస్తుత అభివృద్ధి నమూనాలు అనుచితమైనవి మరియు మనం ప్రాథమికంగా కొత్త ఆలోచనలు అభివృద్ధి చేయాల్సి వుంది. భారతదేశం 'ఆవరణ వ్యవస్థ టైంబాంబు'కు ప్రాతినిధ్యం వహిస్తోంది. పట్టణ భారతంలో నీటి కొరతనేది ఇప్పటికే పెద్ద సమస్యగా వుండగా, అది ఇంకా దిగజారేలాగా వుంది. 'శక్తి' ఖరీదు చాలా ఎక్కువగా వుంది. ఈ రకమైన వనరుల వినియోగ ధోరణి కొనసాగించలేము. మనం మరింత మంచిగా వనరుల వినియోగాన్ని కనుక్కోవాలి మరియు ఈ ప్రాంతాలలో నూతన ఆవిష్కరణలకు తోడ్పడాలి. వండడంలోనూ మంచి వ్యవస్థలు, పారిశ్రామిక, వ్యవసాయ మరియు గృహ ఉపయోగాల కోసం నీటిని మంచి ధరలలో కేటాయింపులు, లేదా వ్యర్థాలు తగ్గించేందుకు మంచి వ్యవస్థలు; వాటిలో జీవపదార్ధ ప్యాకింగ్ కూడా వుంటుంది. ఒక న్యాయమైన మరియు ఇముడ్చుకోగల సమాజాన్ని సృష్టించడానికి చాలా కీలకమైనటువంటి, భరించగల ధర పనితీరు స్థాయిలు, ఆవరణవ్యవస్థ కోసం చెల్లించాల్సిన ధరతో వస్తాయని నేను నమ్ముతున్నాను. ఆవరణవ్యవస్థల పట్లసున్నితత్వంతో ఈ రకమైన నిర్విరామ ఆంతరంగిక అభివృద్ధి సృష్టించేందుకు ముందస్తు షరతులు ఏమున్నాయి?

## 6.పరిపాలన మీద కేంద్రీకరణ

మానవ అభివృద్ధి సూచీలో ఒక దేశం యొక్క స్కోరు, కొనుగోలు శక్తి మాటల్లో తలసరి జిఎస్‌ఐకు మరియు పాలన నాణ్యత- అనగా అవినీతి స్థాయిల మధ్యగల సంబంధాన్ని మనం గమనిద్దాం. ఈ సమాచారం బహిరంగంగా అందరికీ దొరుకుతోంది. ఉదాహరణ కొరకుః

ఎ) పిపిపి మాటలో తలసరి జిఎస్ఐ, ప్రపంచబ్యాంకు నుండి దొరుకుతుంది.

బి) మానవ అభివృద్ధి సూచి అనేది యుఎన్‌డిపి నుండి దొరుకుతుంది.

సి) అవినీతి సూచికనేది ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నుండి దొరుకుతుంది.

మనం ఈ సమాచారాన్ని వినియోగించి, ధనిక మరియు పేద దేశాలను రెండింటిని చూసినట్లయితే, చాలా ఆసక్తికరమైన పోలికలు దొరుకుతాయి.

ఎ) మానవ అభివృద్ధి సూచి, మరియు అవినీతిస్థాయి సూచిలు విశ్లేషిస్తే అవినీతిమయ దేశాలు, తక్కువ స్థాయి అభివృద్ధి కలిగి వుంటాయని చెబుతాయి.

బి) అవినీతిస్థాయి సూచి మరియు పిపిపి మాటల్లో తలసరి జిడిపిలను చూసినట్లయితే అవినీతి దేశాలు ధనికమైనవి కావు. అవినీతి దేశాల్లో చిన్నపాటి సమూహాలు ధనికమైనవయి వుండవచ్చు. కానీ దేశం మొత్తం మీద ధనికమైనది కాదు.

సి) మానవ అభివృద్ధి సూచి మరియు తలసరి జిడిపిలను చూసినాకూడా ఇదే ధోరణి కనపడుతుంది. మానవ వనరుల్లో ఎంత ఎక్కువగా పెట్టుబడి పెడితే దేశం అంతగా ధనవంతమవుతుంది.

ఈ పోలికలను క్రింద చూపించబడ్డాయి. ఈ పోలికలనుండి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను మనం చేయవచ్చును. భారతదేశంలో మానవవనరుల అభివృద్ధి నాణ్యత హీనంగా వుండడానికి వనరుల లేమి కాదని ఎవరయినా నిక్షేపంగా చెప్పవచ్చు. వనరులను వినియోగించడంలో అవినీతి స్థాయి గురించి మనం చూడాలి. మంచి పరిపాలన లేదా తక్కువ అవినీతి, అధిక స్థాయిలో తలసరి జిడిపికి దారితీస్తుంది తప్ప అది దీనికి విరుద్ధ మార్గంలో పోదు. ఏ దేశమూ మొదట ధనవంతమవడం ఆ తర్వాత అది తక్కువ అవినీతి పరమవడం జరగదు.

ఏ దేశమైనా ధనవంతమయినదిగా అయ్యేముందు అది తక్కువ అవినీతివంతమవుతుంది. ధనవంతమవ్వాలంటే మానవ అభివృద్ధి మీద కేంద్రీకరించడం మీద కీలకమయినది. ఈ నిర్ణయాలను చూసి ఆశ్చర్యపోవాల్సిన పనేమీ లేదు. ఇది అంతః దృష్టితోనే స్పష్టమౌతున్నప్పటికీ మనం ప్రపంచం అంతటినుంచి వచ్చిన సమాచారాన్ని చూసినట్లయితే మన నిర్ణయాలు మరింత బలోపేతమవుతాయి. నేను 2006సం॥లో భారతదేశం యొక్క తలసరి జిడిపిని మరియు మానవఅభివృద్ధి సూచిలో దాని ర్యాంకుని (177లో 126వ సంఖ్యగా వుంది) చూశాను. దాని గురించి అంత సంతోషించాల్సిందేమీ లేదు. అవినీతి స్థాయి సూచిలో మనది 3.3గా వుంది (10లో మూడోదిగా వుండగా, కొన్ని దేశాలే మరింత అధ్వాన్నంగా వున్నాయి.)










అవినీతి స్థాయి మరియు మానవ అభివృద్ధి సూచి రెండింటిలో, 2020 కల్లా ఈ మార్కుల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడానికి అవకాశాలున్నాయి. అప్పటికల్లా భారతదేశం ఫిన్లాండ్ స్థాయి చేరకపోవచ్చు కాని అవినీతిలో 7వ స్థాయికి(అమెరికా సంయుక్త రాష్ట్రాలకు దగ్గరలో) మరియు మానవ అభివృద్ధి సూచిలో 175 ర్యాంకుల్లో 20వ స్థానంకు చేరినప్పటికీ మన తలసరి ఆదాయం నాటకీయంగా పైకి పెరుగుతుంది. ప్రస్తుత 3,800 డాలర్ల పిపిపి నుండి 25,000డాలర్ల పిపిపికి చేరుతుందని చెప్పవచ్చు. ఇది ప్రాతినిధ్యం వహించే జిడిపి తేడా మొత్తం 28.2 ట్రిలియన్స్ డాలర్లుగా వుంటుంది. ఈ దేశంలో అవినీతికి మరియు మానవ వనరులపట్ల నిర్లక్ష్యానికి చెల్లిస్తున్న వెల

సుస్పష్టంగాను, దిగ్భ్రాంతికరంగానూ వుండడం వలన అది జాతీయ స్థాయి చర్చకు కేంద్రం కావాలి.
అవినీతితోను మరియు మానవ అభివృద్ధి సూచితోనూ వ్యవహరించడానికి అవసరమైన నిర్దిష్ట మార్గమంటే మరిన్ని చట్టాలు కాదు. మనం కొన్ని ప్రాథమిక ప్రాంతాలమీద కేంద్రీకరించాలని నేను నమ్ముతున్నాను.

ఎ) **మానసిక నమూనాలు:** భారతదేశం, దాని భవిష్యత్తు, దాని అభివృద్ధి అవసరాలు మరియు వ్యక్తుల హక్కుల గురించి చేసే ఆలోచనల మానసిక నమూనాలను మనం సీరియస్‌గా పరీక్షించాల్సిన అవసరం వుంది. ఒక భారతీయుడుగా వుండడమంటే అర్థం ఏమిటి? భారతీయ పౌరుడు ఒకడి మీద పౌరసత్వం ఏ హక్కులను అందజేస్తోంది?

బి) **వ్యక్తుల హక్కులు వర్సెస్ గ్రూపుల హక్కులు:** భారతీయుడవడం వలన వుండే హక్కులతో సన్నిహితంగా వ్యక్తిగత హక్కుల మీద దృష్టి వుంటుంది. గ్రూపుల హక్కుల మీద ఆధారపడి భారతదేశ రాజకీయాలు వున్నాయి. మనం హక్కుల ప్రాథమిక ఆవరణను తిరిగి పరీక్షించాల్సిన అవసరం వుంది. వ్యక్తుల హక్కుల మీద దృష్టిని మళ్లించాలా?

సి) **సమాచార చోదిత పరిష్కారం వర్సెస్ పిడివాదం చోదిత పరిష్కారం:** ఇంతవరకు మనం క్లిష్టంగా గుర్తించిన ప్రతివిషయంమీద చాలా సమాచారం అందుబాటులో వుంది. అయినప్పటికీ తరచుగా చర్చ సైద్ధాంతికంగా వుంటుంది. సమాచారాన్ని వక్రీకరించడం లేదా కనీసం వాడుకోక పోవడం జరుగుతుంది. సిద్ధాంతాన్ని సమాచార చోదక వాస్తవం పైన పెట్టడం వలన కలిగిన మానవ పరిణామాలకు చరిత్రనిండా ఉదాహరణలున్నాయి. దీనిలో స్టాలిన్ కాలంలోని రాజకీయ ఖైదీల నిర్బంధ శిబిరాలు(గులాగ్స్) లేదా మావో నాటి కరువులులో మరణించిన లక్షలాది మంది కూడా వుంటారు. ఉద్దేశ రహితంగానే అవకాశాలను తెలియజేయడంలో హీనంగా వుండడంవలన కలిగే ప్రతికూల పరిణామాల నుండి ఒక దేశాన్ని దెబ్బతినకుండా ప్రజాస్వామ్యం తప్పనిసరిగా కాపాడలేదు.

డి) **నియమాలు వర్సెస్ క్రతువులు:** కష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు మనం 'పీటముడిని విడదీసేవి' వంటి ప్రాథమిక సూత్రాలకు వెనక్కు మళ్లాల్సిన అవసరం వుంది.

ఇ) **సామాజికన్యాయం అంటే సోషలిజంకాదు:** మనం అందరికీ సామాజిక న్యాయాన్ని, సమాన అవకాశాలు సృష్టించడం మరియు అసమానతలు నిర్మూలించడాన్ని, సోషలిజంతో గందరగోళ పరచవద్దు. సోషలిజం అనేది ఒక సిద్ధాంతం. అది సంపదను సృష్టించడంతో సామాజిక సమానతను సృష్టించడంలో ఎక్కడా కూడా విజయవంతం కాలేదు.

ఫ్) **పనితీరులో జవాబుదారితనం:** మనకు జవాబుదారితనంలో మరింత మంచి వ్యవస్థ అవసరం వుంది. అంటువ్యాధులు మరియు నీళ్ల విరేచనాల రోగాల వల్ల ప్రతి సంవత్సరం దాదాపు 2 మిలియన్‌ల శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ 'అనవసరమైన మరియు నివారించగల మరణాలకు' ఎవరు జవాబుదారి వహిస్తారు?

జి) **అవినీతిని రాజద్రోహంగా చూడాలి:** అన్ని స్థాయిల్లో అవినీతితో రాజద్రోహాన్ని చూసినంత తీవ్రతతో వ్యవహరించనట్లయితే, మార్పనేది చాలా నెమ్మదయిన పద్ధతిలో వుంటుంది.

హెచ్) **ఊహాకల్పనమీద కేంద్రీకరణ వర్సెస్ వనరుల మీద కేంద్రీకరణ:** అతిపెద్ద పరిమాణంలో వనరుల పునాది వుండడం కన్నా మన వనరులను అధిక ప్రభావిత అవకాశాలకు ఎలా కేటాయిస్తామనేది ముఖ్యమైనదిగా వుంటుంది.

ఈ సూత్రాల కొరకు భారతదేశంలోని పరిపాలనలో లోతైన మార్పులు మరియు విశేషమైన ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం వుందని నేను గుర్తిస్తున్నాను. కాని భారతదేశంలో పరివర్తనా మార్పు కోసం ఇది కీలకమైనదని నేను నమ్ముతున్నాను.

**ఇసుక అచ్చు పెట్టె (సాండ్ బాక్స్) ఆవిష్కరణ**

75వ పడిలో భారత్ అభివృద్ధి నేపథ్యం కొరకు కీలకమైన చోదకాలను నేను గుర్తించాను. అవి తీవ్ర పేదరికంతో కాకుండా, ఆదాయ అసమానత, జీవన శైలిల గుర్తింపు, నగరీకరణ మరియు సార్వజనీక ఆశల ఆవిర్భావం, ధర-పనితీరు సంబంధాలలో నాటకీయమైన మార్పు, ఆర్థిక అభివృద్ధి మరియు ఆవరణ వ్యవస్థలో సంక్షోభం, చివరగా పరిపాలన పాత్ర మరియు చట్టబద్ధ పాలనలతో సంబంధించినవై వుంటాయి. నా చర్చలో స్పష్టంగా వున్నా కాని ఈ పద్ధతిని అర్థం చేసుకోవడానికి అవగాహన పరిమాణమనేది కీలకమైనది. భారతదేశం వంటి పెద్ద దేశంలో గల 1.2

బిలియన్‌ల ప్రజలు, మనం ఇంతవరకు కనీసం ఊహించని స్థాయిలో పనులు జరగాలని డిమాండు చేస్తున్నారు. అదే విధంగా నేను మార్కెట్ ఆధార పరిష్కారాల మీద స్పష్టంగా కేంద్రీకరించాను. ఈ విశ్లేషణలో పరిమాణం మరియు మార్కెట్ ఆధారిత దృక్పథాలు రెండూను సుస్పష్టంగా వున్నాయి.

75వ వడిలో భారత్ కొరకు నేపథ్యాన్ని కల్పించడంలో నేను గుర్తించిన ఆరు విషయాలను విస్మరించలేం. అభివృద్ధి అంతాకూడా ఈ షరతులను స్వీకరించి వాటిని 'చర్చించటానికి వీలు కానివి' గా చూడాలి. ఈ పరిమితుల కు లోబడే మనం నూతనత్వాన్ని సాధించాలి. ఈ షరతుల కీలకత్వాన్ని ప్రదర్శించడానికి నేను ఇసుక అచ్చు పెట్టె ఆవిష్కరణ లేదా అభివృద్ధి ఇసుక అచ్చు పెట్టె అనే భావనను అభివృద్ధి చేసాను. సామాజిక సమానత్వం మీద కేంద్రీకరణ అనేది ఆదాయ సమానత్వం అవసరాన్ని గుర్తిస్తుంది. చట్టబద్ధ పాలన పరిమితి ఇంతకు ముందు లేవనెత్తిన కీలకమైన పరిపాలనా విషయాలను పేర్కొంటుంది. పర్యావరణ కొనసాగింపు పరిమితి అనేది ఆవరణ వ్యవస్థ శక్తి అవసరాన్ని పేర్కొంటుంది. మరియు నూతన ధర-పనితీరు షరతులు అనేవి ఇంతకు ముందు మనం చర్చించిన మారుతున్న ధర-పనితీరు గ్రాఫ్‌ని స్పష్టంగా తనలో చేర్చుకుంటుంది. మనం ఈ షరతుల్లోపల పని చేయగలమని మరియు నూతన ఆవిష్కరణలు చేయగలమని మనకు తెలుసు. ఉదాహరణకు మనం ధర-పనితీరు గ్రాఫ్‌ను విజయవంతంగా ఛేదిస్తున్నాము. మనం శీఘ్రంగా ఎదుగుతున్నాము. మార్కెట్ ఆధారిత వ్యవస్థల యొక్క విలువ వేగాన్ని పుంజుకుంటోంది. రవాణాలో సిఎన్‌జి వాడకం లేదా వాననీటి సాగు వంటి వాటిలో కాని ఆవరణ వ్యవస్థల అవసరాన్ని మనం కొద్దికొద్దిగా అర్థం చేసుకొంటున్నాము. పరిపాలనా అభివృద్ధిలో లేదా మార్కెట్ ఆధార వ్యవస్థల ద్వారా సామాజిక సమానత్వంతో వ్యవహరించడంలో, మనం చట్టబద్ధ పాలనను అమలు చేయడంలో చాలా తక్కువ అభివృద్ధి సాధించాం. ఈ క్రింద గల ఇసుక అచ్చు పెట్టె ఈ అవసరాలన్నింటిని ఒక చోట కలుపుతూ అన్ని నూతన ఆవిష్కరణలను, విధాన నిర్ణయాలను మరియు ప్రాధాన్యతలను ఈ ఇసుక అచ్చు పెట్టె లోపలనే జరగాలని సూచిస్తుంది.

**ఆర్థిక అభివృద్ధి కొరకు ఇసుక అచ్చుపెట్టె**




ఈ షరతులను అధిగమించవద్దని నేను చెబుతున్నాను. ఈ షరతుల్లోపలే పనిచేయండి. ఆ షరతుల్లోపలే మనం నూతనావిష్కరణలు చేసినంతకాలం మనం అద్భుతంగా పనిచేయగలం. రాజకీయ వేత్తలకు, అధికారులకు, వ్యాపారవేత్తలకు, ఎన్‌జిఓలు మరియు ప్రయివేటు పౌరులకు అదే ఇసుక అచ్చుపెట్టె వుండాలి. నూతనావిష్కరణలపట్ల దృక్పథం వేరువేరుగా వుండవచ్చు కాని, సరిహద్దు షరతులు మటుకు అవే వుండాలి.

ఈ ఉపన్యాసం ప్రారంభంలో నేను సమర్పించునటువంటి 75వ వడిలో భారత్ అనేది, ఒకవేళ మనం ఈ షరతులను అంగీకరించడం మరియు ఈ ఇసుక అచ్చుపెట్టె లోపల పని చేయడంలో క్రమశిక్షణతో వున్నట్లయితే అది సాధ్యమవుతుంది. భారతదేశ భవిష్యత్తు పట్ల నేనెప్పుడూ ఆశావాదంతోనే వున్నాను. ముగించేముందు 1989లో ఒక సిఐఐ సమావేశంలో నేను చేసిన ప్రసంగానికి మళ్ళీ వెళ్ళాలని నేను అనుకుంటున్నాను, 1989లో భారతదేశం పట్ల నా దృష్టి కోణం, దాని భవిష్యత్తును నేను చూసిన తీరు ఈ క్రింద చూపిన విధంగా వుంది.

# రూపు దిద్దుకుంటున్న ప్రపంచ క్రమం

## 1989లో నా దృష్టికోణం




ఆ సమయంలో ప్రపంచ పారిశ్రామిక దృశ్యాన్ని చూసినట్లయితే అంతర్జాతీయ సంస్థలు మరియు స్థానిక సంస్థలు వుండేవి. కొన్ని దేశాలు పెద్ద(ప్రపంచస్థాయి), స్థానిక మార్కెట్‌ను మరియు కొన్ని చిన్న స్థానిక మార్కెట్‌లకు ప్రాతినిధ్యం వహించాయి. అంతర్జాతీయ సంస్థలు చిన్న స్థానిక మార్కెట్‌లు గల దేశాలయినటువంటి అమెరికా, జపాన్ మరియు జర్మనీలతోపాటు, ఫిన్‌లాండ్, నెదర్లాండ్స్, స్విట్జర్‌లాండ్‌ల నుండి వచ్చాయి. ఏమైనప్పటికీ ప్రపంచస్థాయి స్థానిక మార్కెట్‌లకు ప్రాతినిధ్యం వహించడంతోపాటు, అంతర్జాతీయ సంస్థలకు నివాసాలుగా చెప్పకోదగ్గవిగా కొన్ని దేశాలే వున్నాయి. ఆ సమయంలో భారతదేశం అంతర్జాతీయ సంస్థలు కలిగి లేదు మరియు చాలా చిన్న స్థానిక మార్కెట్ కలిగి వుంది. 2000 కల్లా భారతదేశం మరియు చైనాలు ఎంపిక చేయబడిన గ్రూపు దేశాలయిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జర్మనీ మరియు జపాన్‌లతో పాటు చేరగలవని నేను జోస్యం చెప్పాను. మనం ఇంకా అక్కడికి చేరలేదు కాని అదే దారిలో వున్నాం. భవిష్యత్తులో జి-7, మరియు జి-8లు భారతదేశాన్ని చేర్చుకోవడం లాంఛనప్రాయం కావచ్చును. ఆ సమయంలో నమ్మినవాళ్ళు ఎక్కువమంది లేరు. ఇప్పడు అది వాస్తవమయింది. ఇక్కడ వున్న వాళ్ళం అందరం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం తన స్థానాన్ని సంపాదించుకున్నదని విశ్వసిస్తున్నాము.

భారతదేశంలోని పేదలు ప్రయాణానికి సిద్ధంగా వున్నారని నేను భావిస్తున్నాను. భారతదేశంలోని ఉన్నత వర్గాలు మరియు భారతీయ రాజకీయ వేత్తలతోనే సమస్య వుందని నేను అనుకుంటున్నాను. భారతదేశాన్ని మనం అర్థం చేసుకోవాలంటే మనం దాని గతం లోతుల్లోకి మళ్ళి చూడాల్సి వుంటుంది. ఇటీవలి గతం దాని మేధస్సు గురించిన జాడలను ఇవ్వలేదు. భారతదేశం లోని, బహుశా ప్రపంచంలోనే మొదటి నైతికశాస్త్రవేత్త తమిళ సాధువు తిరువళ్ళువార్. ఆయన నాటకీయంగా ఒక విషయం చెప్పాడు: “ఒక వేళ భగవంతుడు కూడా నీకు వ్యతిరేకమైనప్పటికీ కష్టపడి పని చేయడంతో నీవు లక్ష్యాన్ని చేరతావు”. 2000 సం॥ల క్రితమే ఆయన “నిన్ను నువ్వు తప్ప వేరే ఎవ్వరినీ నిందించకు” అని అన్నాడు. భారతీయులు తమ స్వంత భవిష్యత్తుకు తామే బాధ్యత తీసుకోవడం కన్నా శక్తివంతమైనది మరోటి లేదని నేను అనుకుంటున్నాను. ఒక వేళ 75వ వడిలో భారత్ ప్రపంచ నాయకుడు కాలేదు. అంటే, ఆ వైఫల్యం భారతీయులదే తప్ప మరొక కారణం వుండదు. బయటనుండి ఎవరూ కూడా మనం విజయం సాధించడానికి అడ్డుపడటం లేదు. అందువలన ఈ పరివర్తననేది మనరుల గురించి కాదు. అది నూతన భారతాన్ని నిర్మించడంలో మన విశ్వాసాన్ని గురించి ఉంది. ఒకవేళ మనం అలాంటి భారతదేశాన్ని

మనం ఊహించలేక పోయినట్లయితే దాన్ని సృష్టించలేము. భారతదేశం యొక్క వాస్తవ భవిష్యం పట్ల ఊహాకల్పన మరియు విశ్వాసం మనకు కావాలి. గాఢావేశం, ధైర్యం మరియు తప్పనిసరిగా అపారమైన మానవత్వం మరియు నమ్రత మనకు కావాలి.

**కృతజ్ఞతలు:**

i . శ్యామ్ పిట్రోడా నాయకత్వంలోని ది నాలెడ్జి కమిషన్ మరియు..................................నాయకత్వంలో స్కిల్స్ కమిషన్‌లనేవి ఈ దిశలో మంచి ప్రారంభంగా చెప్పవచ్చును.

ii. సికె ప్రహ్లాద్ ; ది ఫార్చ్యూన్స్ ఎట్ ది బాటమ్ ఆఫ్ ది పిరమిడ్ ; ఎరాడికేషన్ ఆఫ్ పావర్టి త్రూ ప్రాఫిట్స్, వార్టన్ పబ్లిషింగ్, 2004 మరియు

సికె ప్రహ్లాద్ ; ద ఇన్నోవేషన్ సాండ్ బాక్స్; స్ట్రాటజి బిజినెస్ 2007

iii. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్

iv. సోర్స్! యుఎన్ పాపులేషన్ డివిజన్ వరల్డ్ పాపులేషన్ ప్రాస్‌పెక్ట్స్ 2006

v. 10 శాతం అభివృద్ధి మరియు 10 మిలియన్‌ల కొత్త ఉద్యోగాల గురించి, 2002 నుండి ఎన్నో సార్లు మాట్లాడాను.

vi. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్